ప్రకాశం జిల్లా తేది:20.10.2022

నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

ముఖ్యమైన కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే మార్గాలపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు

అపరిష్కృతంగా ఉన్న లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చెయ్యాలి

దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముందస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

జిల్లాలోని అందరూ పోలీసు అధికారులతో ఈ రోజు ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు ప్రత్యేకించి హత్య కేసులు, మర్డర్ ఫర్ గైన్, గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులు, స్ప్లిట్ అప్ కేసులు, సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్ కేసులు, *NDPS*, *PDS* రైస్, లోక్ అదాలత్, డీసీ షీట్స్, ఎక్స్ప్లోజివ్ మెటీరియల్ & క్రాకర్స్ ఫైల్స్, *OE* ఫైల్స్, డీసీ షీట్స్, డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ మరియు ఇతర కేసులను సమీక్షించారు.

పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసుల నమోదు, నిందితుల అరెస్టు, విచారణ, ఛార్జిషీటు దాఖలు మరియు పెండింగ్ కేసులు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి ఆయా కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే మార్గాలపై దిశా నిర్దేశాలు చేశారు.

ఏదైనా నేరం జరిగినప్పుడు నేర స్థలంలో నేర పరిశీలనా రిపోర్ట్ కు సంబంధించి పలు మెళుకువలను ఎస్పీ గారు స్వయంగా అధికారులకు వివరించారు. నేర స్థలంలో నేరానికి సంబదించిన ఆధారాలను, వస్తువులను ఏ విధంగా సేకరించి భద్రపరచాలో అధికారులకు వివరించారు. అసిస్టెంట్ *PP* వి. లక్ష్మీనారాయణ ద్వారా ఐ.టి, *PDS* రైస్, ఎక్స్ప్లోజివ్స్ మొదలైన చట్టాలపైన పోలీస్ అధికారులకు అవగాహనా కల్పించి ఆయా చట్టాలపై వారికున్న సందేహాలను నివృత్తి చేసినారు.

పోలీస్ స్టేషన్ల వారి యుఐ కేసులు తగ్గించుకోవాలని, అపరిష్కృత పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. వివిధ కేసుల్లో నిందితుల అరెస్టులు, చార్జి షీట్లు దాఖలు, సామాన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే *CC*, *PRC* మరియు *SC* నంబర్స్ తీసుకోవాలని, కోర్ట్ డ్యూటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కోర్టు ట్రయల్ కు సమర్థవంతంగా హాజరవుతూ కన్విక్షన్ల శాతాన్ని పెంచాలన్నారు.

రానున్న లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసి, ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చెయ్యాలని, సైబర్ నేరాల్లో ప్రాథమిక దర్యాప్తు, ఐటి యాక్ట్ చట్టాలపై సమగ్ర పట్టు సాధించి సైబర్ కేటుగాళ్లకు కఠిన శిక్షలు పడే విధంగా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, సైబర్ నేరాల నివారణకు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

దొంగతనాల కేసులల్లో టెక్నాలజీ ఉపయోగించి కేసులను ఛేదించాలని, ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలన్నారు. నేరాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటూ విజిబుల్ పోలీసింగ్, ప్రొయాక్టివ్ పోలీసింగ్ పద్ధతులను అవలంబించాలని సూచించారు. రానున్న దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముందస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల విషయంలో అధికారులు అలసత్వానికి తావివ్వరాదని ఆదేశించారు.

పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులు, మహిళలతో మర్యాద పూర్వకంగా, స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింప చెయ్యాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.

ఈ కార్యక్రమంలో *ASP* (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, *SEB ASP* యన్.సూర్యచంద్ర రావు, *AR ASP* అశోక్ బాబు గారు, *DSB DSP* బి.మరియాదాసు, అన్ని సబ్ డివిజన్ల డిఎస్పీలు యు.నాగరాజు, నారాయణ స్వామి రెడ్డి, కిషోర్ కుమార్, డీటీసి డిఎస్పీ రామకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, *DCRB* సిఐ యన్.శ్రీకాంత్ బాబు, లీగల్ అడ్వైజర్ వేణు గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.




POLICE


4







